సాక్షి

# ఐఐఎంవీలో నూరు శాతం నియామకాలు



నియామకాలు సాధించిన విద్యార్థులు

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నంలో 2016–18 విద్యా సంవత్సరం పీజీపీ కోర్సులో చేరిన విద్యార్థులు నూరు శాతం ఉపాధి అవకాశాలను సాధించారు. బ్యాచ్‌లో 60 మంది విద్యార్థులు 42 సంస్థల్లో ఉపాధి పొందారు. విద్యార్థుల సగటు వార్షిక వేతనంగా రూ.12.07 లక్షలు సాధించారని తెలిపారు. కేపీఎంజీ, అమూల్, జీఎంఆర్, బోష్, సదరన్‌లాండ్ గ్లోబల్ సర్వీసెస్, టెక్‌ప్రెస్ట్, క్లిక్‌లాబ్స్, ముసిగ్మా, రాష్ట్ర ప్రభుత్వం తదితర సంస్థలు ఐఐఎంవీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాయి. రాష్ట్ర ప్రభుత్వం విజన్ మేనేజ్‌మెంట్ విభాగంలో పలువురిని నియమించింది. ముగ్గురు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్‌ను అందించింది. ఈ సందర్భంగా ఐఐఎంవీ సంచాలకుడు ఆచార్య ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో మెరుగైన ఉపాధి అవకాశాలను సాధించారన్నారు. కెరియర్ డెవలప్‌మెంట్ సర్వీస్ ఛైర్మన్ ఆచార్య గణేష్ ఎస్ ప్రభు మాట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ఉపాధి పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెక్రటరీ గౌరవ్ సోన్వాల్ తదితరులు పాల్గొన్నారు.